క్లుప్తంగా

ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వడమే లక్ష్యం



బూరుగుపూడిలో బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: ప్రతిఇంటికీ తాగునీరు ఇవ్వాలన్నదే జగన్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాల్లో ప్రజల దాహార్తి తీరుతోందన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడిలో ఈ పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన కొత్త బోర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఇప్పటి వరకూ రూ.65 కోట్లతో పలు గ్రామాల్లో పథకాలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వానికి ప్రతిపాదించిన మరో రూ.220 కోట్లు రావాల్సి ఉందనీ, అవి వస్తే మరిన్ని గ్రామాలకు నీరందుతోందన్నారు. బూరుగుపూడిలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.54 కోట్లతో బోర్‌ను ఏర్పాటు చేసినట్టు, అలాగే 2 వేల మీటర్ల దూరం నుంచి గ్రామానికి పైపులైన్ నిర్మాణ పనులు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కోరుకొండ జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, వ్యవసాయ సలహామండలి జిల్లా కమిటీ సభ్యుడు కంటే వినయ్ తేజ, వైఎస్సార్ సీపీ నాయకులు మేకా నెహ్రూరాజు, పిట్టా కృష్ణ, ఏడిద పండు, బుడ్డిగ సత్తిబాబు, ఉల్లి గణ, అడపా నరసింహమూర్తి పాల్గొన్నారు.

పాఠశాలలకు వితరణ



గుమ్ములూరు హైస్కూల్లో వాటర్ కూలర్‌ను ప్రారంభిస్తున్న బ్యాంకు ఆఫీసర్లు

మధురపూడి: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కోరుకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు పలు వస్తువులు వితరణ చేశారు. నేరుళ్ల రాజేష్ ఆధ్వర్యంలో రాగిజావ తాగడానికి గ్లాసులు, వాటర్ కూలర్ అందించారు. గుమ్ములూరు హైస్కూల్, రాజవరం ప్రాథమిక పాఠశాలకు రూ.25 వేలు విలువైన సామగ్రి ఇచ్చారు. కార్యక్రమంలో గుమ్ములూరు హెచ్ఎం శీలం నాగ త్రినాథ్, రాజవరం హెచ్ఎం జీవీ శివబాబు పాల్గొన్నారు.

వరివడిగా కోతలు

- కూలీల కొరతతో యంత్రాలే ఆధారం
- ఆశాజనకంగా రబీ దిగుబడి
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

బిక్కవోలు: నియోజకవర్గంలో వరి పంట కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. కూలి రేట్లు పెరగడంతో పాటు కూలీల కొరత వేధిస్తుండటంతో 90 శాతం మంది రైతులు యంత్రాలతోనే కోతలు చేయిస్తున్నారు. తక్కువ ఖర్చుతో గంటల వ్యవధిలో ధాన్యం చేతికి అందివస్తుండటంతో యంత్రాల వైపు చాలా మంది మొగ్గు చూపుతున్నారు. మండు వేసవి అయినప్పటికీ వాతావరణంలో మార్పులతో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు హడావుడి పడుతున్నారు. మరో 15 రోజులు వర్షాలు రాకుండా ఉంటే ఈ ఏడాది పంట పూర్తి స్థాయిలో అందుతుంది. కూలీలతో కోయిస్తే రెండు మూడు రోజులు పనలపై ఆరబెట్టాల్సి ఉంటుంది. ఆ సమయంలో వర్షం కురిస్తే పంటకు ముప్పు తప్పదని రైతులు చెబుతున్నారు. ఈ ఇబ్బందులు పడలేక రైతులు యంత్రాలతోనే కోతలు పూర్తి చేసి పొలంలోనే ధాన్యం విక్రయిస్తున్నారు. కొంతమంది పాడి రైతులు మాత్రం పశుగ్రాసంగా ఎండు గడ్డిని ఉపయోగించుకునేందుకు కూలీలతో కోతలు కోయిస్తున్నారు. వీరు సుమారు 10 శాతం ఉంటారు.



ఊలపల్లిలో యంత్రంతో కోతలు కోస్తున్న రైతులు

అనుకూలించిన వాతావరణం

రబీ సాగులో ఈ ఏడాది కూడా వాతావరణం అనుకూలించింది. గతంలో అకాల వర్షాలు, సుడిదోమ, దోమపోటుతో పంట నష్టం వచ్చేది. ఈ ఏడాది అంతా సజావుగా సాగింది. దిగుబడులు గతం కంటే బాగున్నాయి. నియోజకవర్గంలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, పెదపూడి మండలాల్లో సుమారు 48 వేల ఎకరాల్లో రబీ సాగు చేశారు. ఇప్పటికే 10 శాతం పంట కోతలు పూర్తయ్యాయి. మరో పదిహేను రోజుల్లో మొత్తం కోతలు పూర్తయ్యే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు 40 నుంచి 50 బస్తాల వరకూ దిగుబడి వస్తుందని తెలిపారు.

అపరాల సాగుకు ఇబ్బంది

రబీ పంట తరువాత రైతులు ఖరీఫ్ సాగుకు ముందు అపరాల పంటలు వేస్తుంటారు. ప్రస్తుతం రబీలో పంటను యంత్రాల ద్వారా కోతలు కోయిస్తుండటంతో గడ్డంతా పొలాల్లోనే ఉండి పోతోంది. దీనివల్ల అపరాల విత్తనాలు చల్లినా పాదై.. మొలకలు రావడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు అపరాల సాగుకు దూరంగా ఉంటున్నారు. కొంతమంది రైతులు మాత్రం చేలల్లోని గడ్డిని తొలగించి పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర అపరాల పంటలు వేసేందుకు మొగ్గు చూపుతున్నారు.

బాగానే పండింది



ప్రస్తుతానికి పంట బాగానే పండింది. అయితే కోతలు పూర్తయ్యేవరకు వరుణుడు కరుణించాలి. కోతలు కోసి, ధాన్యం విక్రయించే వరకు వర్షాలు రాకుండా ఉంటే పంట పూర్తి స్థాయిలో అందుతుంది.

– సప్పా సత్యనారాయణ, కౌలు రైతు, కొంకుదురు

అపరాలు సాగు చేయాలి



యంత్రాలతో కోతలు కోసినా అపరాల సాగు చేయవచ్చు. కోత కోసే ముందురోజునే అపరాల విత్తనాలు చల్లు కోవాలి. అపరాలు సాగు చేయని రైతులు యంత్రాలతో కోతలు కోసి.. అక్కడ ఉన్న గడ్డి పంట పొలం అంతా సద్దితే తేమ వల్ల భూసారం పెరుగుతుంది.

– సామ్యూల్ జాన్, మండల వ్యవసాయ అధికారి, బిక్కవోలు

ఈబీసీ నేస్తంపై అవగాహన



మర్రిపూడిలో ఈబీసీ నేస్తం లబ్ధిదారులతో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు

రంగంపేట: మర్రిపూడి గ్రామంలో సర్పంచ్ వేము మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఈబీసీ నేస్తంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, ఎంపీపీ రిమ్మలపూడి శ్రీదేవి ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఇప్పటి అమ్మఒడి, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా, చేయూత, కాపు నేస్తం వంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. అక్కాచెల్లెమ్మల పేరిట ఉచితంగా ఇళ్ల పట్టాలు అందించారన్నారు. ఈబీసీ నేస్తం ద్వారా రూ.15 వేలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, మండల సాగునీటి సంఘం అధ్యక్షుడు పుట్టా సోమన్నచౌదరి, గ్రామ పార్టీ కన్వీనర్ వేము చిరంజీవి, కార్యదర్శి బి.గౌరీశాంతి, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగన్ పాలనపై జనంలో ఆనందం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- కరకుదురులో గడప గడపకు మన ప్రభుత్వం



కరకుదురులో ప్రజలకు అందిన లబ్ధిని చదివి వివరిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

పెదపూడి: ప్రతి కుటుంబానికి సంక్షేమం, అభివృద్ధి అందించాలని జనరంజక పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ఆనందం, ప్రతి గడపలో సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. కరకుదురులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ తీసుకొచ్చిన గ్రామ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పథకాలు ప్రజల ఇంటి ముంగిటకే అందుతున్నాయన్నారు. వలంటీర్లు సైనికుల్లా పనిచేస్తూ సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో జగనన్న ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని పేదలందరికీ చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. దీంతో ఏ గడపకు వెళ్లినా ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదిస్తున్నారని, మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, సర్పంచ్ వుండ్రు చంద్రకళ, వైస్ ఎంపీపీ కర్రెడ్ల వెంకన్న బాబు, హితకారిణి సమాజం డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, పార్టీ మండల అధికార ప్రతినిధి వాసంశెట్టి మాధవ, మాజీ సర్పంచ్ సానా రాంబాబు, పార్టీ గ్రామ కన్వీనర్ పెమ్మన బోయిడి రాజు, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు

రాజానగరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని రాజానగరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కుందేటి ప్రసాద్ శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, పంచాయతీ కార్యదర్శి మేకా ప్రసాద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: ఇనుగంటివారిపేటలో రాజమహేంద్రవరం – సీతానగరం రోడ్డును ఆనుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ జ్యోత్స్న, సర్పంచ్ సత్యం రాంపండు శుక్రవారం ప్రారంభించారు.

పెదపూడి: గ్రామ పంచాయతీ వద్ద చలివేంద్రాన్ని ఎంపీపీ కేతా తులసి, సర్పంచ్ కలవల కృష్ణమూర్తి ప్రారంభించారు. ఎంపీడీఓ పి.విజయభాస్కర్, ఈఓపీఆర్డీ కె.హరికృష్ణ సత్యరెడ్డి, సచివాలయం కార్యదర్శి మన్యం శ్రీనివాసు చౌదరి పాల్గొన్నారు.

నేడు అనపర్తి మండల సమావేశం

అనపర్తి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీపీ బీఎల్ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

అనపర్తి: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని, ముందస్తు జాగ్రత్తలతో వాటిని అరికట్టవచ్చునని అనపర్తి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగురెడ్డి అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనపర్తి అగ్నిమాపకశాఖ అధికారి జె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 1944లో బొంబాయిలో షిప్‌యార్డులో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ఏటా ఏప్రియల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు, దేవీచౌక్ సెంటర్, బస్టాండ్, పాతవూరులోని వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా అగ్నిమాపక కేంద్రం ప్రాంగణంలో గల అమరవీరుల స్థూపం వద్ద డాక్టర్ రామగురెడ్డి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు.



అమరవీరులకు నివాళులర్పిస్తున్న డాక్టర్ రామగురెడ్డి, శ్రీనివాసరెడ్డి

ఇరువర్గాల మధ్య ఘర్షణ

రంగంపేట: మండలం ముకుందవరం గ్రామంలో శుక్రవారం అంంంబేడ్కర్ జయంతి వేడుకలు రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణకు దారితీశాయి. ఘటనకు సంబంధించిన పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేడ్కర్ యూత్ సభ్యులు గూడ్స్ ఆటోలో సౌండ్ సిస్టం, ట్రాక్టర్‌పై జనరేటర్ పెట్టుకుని డీజేతో గ్రామ వీధుల్లో ఊరేగుతుండగా ముకుందవరం నుంచి దొంతమూరు వెళ్లే దారిలో చెరువుగట్టు, రామాలయం మధ్య రోడ్డుపైకి ఊరేగింపు చేరుకోగా అదే రోడ్డులో వచ్చిన జేసీబీకి దారి ఇవ్వాలని డ్రైవర్ నవీన్ హారన్ కొట్టగా దారి ఇవ్వకపోవడంతో పక్కనుంచి వెళ్లి పొలం వద్ద ఉన్న దొడ్డిలో జేసీబీ పార్కు చేస్తుండగా ఊరేగింపులో ఉన్న కొందరు యూత్ సభ్యులు జేసీబీ డ్రైవర్ నవీన్ వద్దకు వెళ్లి ఘర్షణ పడుతూ దాడి చేశారు. దీంతో ఘర్షణలో గాయపడ్డ నవీన్ సామాజిక వర్గం వారందరూ డీజేను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరగడంతో ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో చేరుకుని ఇరువర్గాల మధ్య రాజీకి యత్నించారు. ఎంత ప్రయత్నించినా గొడవ సద్దుమణగపోవడంతో సౌండ్ సిస్టం, జనరేటర్ ఉన్న ఆటో, ట్రాక్టర్‌లను పోలీసు స్టేషన్‌కు తరలించి, గాయపడ్డ నవీన్‌కు ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలను శనివారం పోలీసు స్టేషన్‌కు రావాలని ఆదేశించారు.



అనపర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి



గోకవరంలో 12 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



నల్లమిల్లిలో నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు



నన్నయలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న యూనివర్సిటీ అధికారులు

బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేడ్కర్



బూరుగుపూడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు

మధురపూడి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడిలో పార్టీ వ్యవసాయ సలహామండలి జిల్లా కమిటీ సభ్యుడు కంటే వినయ్‌తేజ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కోటికేశవరంలోని పీహెచ్‌సీని ఈ నెల 14వ తేదీన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీతో ప్రారంభోత్సవం చేస్తామన్నారు. కోటికేశవరంలో సర్పంచ్ ముడే సింధూ దివ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు కామేష్ ఆధ్వర్యంలో, శ్రీరంగపట్నం, బూరుగుపూడి, గాడాల తదితర గ్రామాల్లో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలకు హాజరయ్యారు. జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గణేశుల పోసి, పార్టీ నాయకులు కొండపల్లి దుర్గారావు, ముడే కామేష్, పిట్టా కృష్ణ, ఏడిద పండు, చాటపర్తి దుర్గారావు, మేకా శ్రీహరి, అడపా నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఒక మంచి పథకానికి అంబేడ్కర్ పేరు

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా
- ఘనంగా అంబేడ్కర్ జయంత్యుత్సవం



సీతానగరంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరును నియోజకవర్గంలో ఒక మంచి ప్రాజెక్టుకు పెట్టాలని నిర్ణయించామని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా తెలిపారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గంలో శుక్రవారం పలుచోట్ల ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహాలకు పూలమాలల వేసి, నివాళులర్పించడంతోపాటు పలుచోట్ల కేక్‌లు కట్ చేసి, అందరికీ పంచారు. ఆయా ప్రాంతాలలో జరిగిన సభలలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని దివాన్‌చెరువు, శ్రీరామపురం, కానవరంలలో ఆయన విగ్రహాలకు పూలమాలల వేసి, నివాళులర్పించడంతోపాటు కేక్‌లు కట్ చేసి, అందరికీ పంచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, దాసివెంకట్రావు, రామిశెట్టి వాసు, బర్రె స్వామి, వేమగిరి కృష్ణ, బోయిడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నన్నయ యూనివర్సిటీలో..

దేశానికి అత్యంత విలువతో కూడిన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. పల్ల కడియంలో ఎంపీటీసీ కోఆర్డినేటర్ జాలెం కృష్ణ, సంఘం అధ్యక్షుడు కొండ సుబ్బారావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. లాలాచెరువు హెచ్‌బీ కాలనీలో బీజేపీ నాయకుడు బొమ్మల సతీష్, జనసేన నాయకుడు బొర్రా వీరబాబు హాజరయ్యారు. ఫరిజల్లిపేటలో జనసేన నాయకులు మేడపాటి గురుదత్ ప్రసాద్, గంటా స్వరూప పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

సీతానగరం: మండల కేంద్రమైన సీతానగరంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి సీఎం జగన్ అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సీతానగరం – రాజమహేంద్రవరం రోడ్డు విస్తరణలో భాగంగా ఈ రోడ్డు వెంబడి ఉన్న అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాల స్థానంలో కొత్తవాటిని నెలకొల్పేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, వైస్ ఎంపీపీ-1 ముదునూరి సురేష్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, ఉపసర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, ఎంపీటీసీ వెన్నెల అప్పల నాయుడు, చల్లమళ్ల సుజీరాజు, మద్దాల కొండలరావు, కవల కృష్ణమూర్తి పాల్గొన్నారు. బొబ్బిల్లంక నుంచి సీతానగరం వరకు మండల అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు. బొబ్బిల్లంక, జాలిమూడి, మునికూడలి, ఇనుగంటివారిపేట, ముగ్గళ్ల, రఘుదేవపురంలో జరిగిన కార్యక్రమాల్లో రాజా పాల్గొన్నారు. ఇనుగంటివారిపేటలో అంబేడ్కర్ విగ్రహ పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూనవరంలో సర్పంచ్ సుంకర గంగాలక్ష్మి ఆధ్వర్యంలో జయంత్యుత్సవం జరిగింది.

జి.మామిడాడలో..

పెదపూడి: జి.మామిడాడలో ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎస్సీ సామాజిక భవనానికి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కేతా తులసి, సర్పంచ్ లంక మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మ పాల్గొన్నారు. కరకుదురులో వైస్ ఎంపీపీ కర్రెడ్ల వెంకన్నబాబు అంబేడ్కర్ విగ్రహం వద్ద రూ.లక్ష వెచ్చించి మెట్లు నిర్మించారు. దానిని ఎమ్మెల్యే ప్రారంభించారు. హితకారిణి సమాజం డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ పాల్గొన్నారు. పెదపూడిలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ అమ్మన్న చౌదరి(పెద్దబ్బు), నల్లమిల్లి గంగిరెడ్డి, తహసీల్దార్ శుభాష్, ఎస్సై వాసు, సర్పంచ్ కలవల కృష్ణమూర్తి నివాళులు అర్పించారు. అన్నదానం నిర్వహించారు. కాండ్రేగులలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వేండ్రలో మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పుట్టకొండలో గ్రామ సర్పంచ్ వల్లు వెంకటరమణ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ జయంతి, ఉస్మానియా యూనివర్సిటీ నవ చేగువేరా యువకిశోరం జార్జిరెడ్డి వర్ధంతి శహపురంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజుబాబు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మడికి సత్యం, ఉపాధ్యక్షుడు ఎల్లే సత్తిబాబు, అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

మహామేధావి అంబేడ్కర్

గోకవరం: ప్రపంచం గర్వించదగ్గ మహామేధావి, అందరికీ ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. స్థానిక అరవపేటలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ఆధ్వర్యంలో రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన 12 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక సంజీవయ్యనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎంపీపీ పాఠశాలలో రూ.3 లక్షల ఎంపీపీ నిధులతో నిర్మించిన అంబేడ్కర్ కళావేదికను ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత మల్లవరంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సుంకర వీరబాబు, కర్రి సూరారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు దాసరి తమ్మన్నదొర, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గుల్లా ఏడుకొండలు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

దివాన్‌చెరువులో..

రాజానగరం: దివాన్‌చెరువులోని ఎస్సీ పేట, గ్రామ సచివాలయం-1 వద్ద శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆ గ్రామంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.

మహోన్నత వ్యక్తి అంబేడ్కర్

అనపర్తి: అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత ఊరు పాతపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు నేషనల్ వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, ఏజీపీ వెలగల లక్ష్మీనారాయణరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎస్ఎస్, పారిశ్రామికవేత్త తేతలి నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొండేటి భీమేష్, ఏడు కొండలు, సచివాలయ కన్వీనర్ రాజు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తిరగటి శివ, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీడీఓ బీఎల్ నరసింహం, పడాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అనపర్తి సివిల్ జడ్జి కోర్టులో...

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య పాల్గొని అంబేడ్కర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం బార్ అసోసియేషన్ హాలులో జ్యోతీరావ్ పూలే చిత్రపటాన్ని ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ చైర్మన్ పినిపే వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బిక్కవోలులో..

బిక్కవోలు: కొమరిపాలెం, బలభద్రపురంలో అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు రొంగల పద్మావతి, ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, కొమరిపాలెం సర్పంచ్ వాసంశెట్టి రవికుమార్, బలభద్రపురం సర్పంచ్ బుంగా రామారావు పాల్గొన్నారు. బిక్కవోలులో ఏఎంసీ మాజీ చైర్మన్ జంగావీర వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ సరెళ్ళ సుమలత, రంగాపురం సర్పంచ్ గంటికోటి వీరభద్రరావు, పందలపాకలో సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి నివాళులు అర్పించారు.

రంగంపేట: నల్లమిల్లి ఎస్సీకాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రవి పాల్గొన్నారు.